# మేకల సబ్బులు

- నల్లాని చక్రవర్తుల గోపాల్



"ఉదయం ఆరు గంటలకి వచ్చి షాపు తాళం తీయాలి. వాకిలి తుడిచి నీళ్ళు జల్లాలి. రెంచిలు, పటకార్లు వగైరా పనిముట్లను శుభ్రంగా తుడిచి వరుసగా పేర్చాలి. రాత్రి తొమ్మిది గంటల దాకా చెప్పిన పని చెప్పినట్లుగా చేయాలి" ఇవి ఉద్యోగ బాధ్యతలు.

"ఎవరైనా వచ్చి అడిగితే పదేళ్ళు నిండాయని చెప్పాలి. ఐదవ తరగతి చదివి బడికి వెళ్ళటం మానేసానని చెప్పాలి. వచ్చే సంవత్సరం ప్రైవేటుగా ఏడవ తరగతి పరీక్ష రాస్తానని చెప్పాలి. ఎట్టి పరిస్థితిలోనూ నిజం వయస్సు చెప్పకూడదు".

ఇవి ఉద్యోగ నిర్వహణలో పాటించవలసిన నియమ నిబంధనలు. మంత్రులు, గవర్నర్లు ప్రమాణ స్వీకారాలు చేసినప్పుడు చెప్పే ప్రభుత్వ రహస్యాల ప్రతిజ్ఞల కంటే కాస్త తక్కువ స్థాయి కలవి.

"ఇంక రోజుకి రూపాయి జీతం ఇస్తాను. ఉదయం, సాయంత్రం టీ ఇస్తాను. మధ్యాహ్నం భోజనం ఇంటి నుండి క్యారేజీ తెచ్చుకోవాలి. మానేసిన రోజు జీతం ఉండదు. వారం రోజుల కంటే ఎక్కువ మానేస్తే పనిలోంచి తీసేస్తాను" ఇవి జీతభత్యాల విషయాలు.

అమ్మమ్మ చేయి పట్టుకుని నిలబడ్డ ఆరేళ్ళ చిన్నిగాడికి ఇవన్నీ అర్థం చేసుకునే వయసు, మనసు కూడా లేవు. వాడు అమిత ఆశ్చర్యంగా షెడ్డులో వున్న మోటార్ సైకిళ్ళవైపు, తళతళ మెరుస్తున్న వాటి చక్రాలవైపు చూస్తున్నాడు.

అమ్మమ్మ మౌనంగా అన్నింటికి తల ఊపిన వైనం వాడు గమనించలేదు. వాడు ఆశ్చర్యం నుండి తేరుకునే సరికి అమ్మమ్మ అక్కడ లేదు. వాడి తలపైన మొట్టికాయ పడింది

"మొదటి రోజునే ఇంత పరాకా! ఆ టీబడ్డీకి వెళ్ళి నేను చెప్పానని చెప్పి రెండు స్ట్రాంగ్ టీలు పట్రా!" ఉద్యోగం మొదలయ్యింది.

భగవద్గీతలో ఉన్న ఏడు వందల శ్లోకాలు



**ఫుడ్ డైరీ:** లావుగా ఉండటం కూడా ఒక రకమైన అనారోగ్యం. దీన్ని నుంచి విముక్తి పొందాలనుకునేవారు ఫుడ్ డైరీని తయారుచేసుకుంటే ప్రయోజనం ఉంటుంది. రోజూ ఏం తింటున్నాము అన్న విషయాన్ని ఆ డైరీలో నోట్ చేసి పెట్టుకుంటే ఆహారం తీసుకునే సమయంలో తగ్గించి తినడానికి సులభమవు తుంది.

**డైటిడింగ్ చెయ్యకుండా:** డైటింగ్ ఆరోగ్యానికి మంచి చెయ్యకపోగా హాని చేస్తుంది. అందువల్ల లావుగా ఉన్నామనే ఆలోచనలో పడి చాలా మంచి ఈ విషయాన్ని పట్టించుకోరు. డైటింగ్ చెయ్యకుండా కూడా లావు తగ్గచ్చు. మీరు ప్రతి రోజూ తీసుకునే ఆహారంలో 80 శాతం మాత్రమే తీసుకోండి. మిగతా ఆహారం తీసుకోవడానికి ముందు 20 నిమిషాలు వేచి ఉండండి. అప్పటికి కడుపు నిండిపోయినట్లు అనిపిస్తుంది. కాబట్టి మీరు రోజుకు 80శాతం మాత్రమే తీసుకోగలుగుతారు.

**వాకింగ్, సైక్లింగ్:** రోజుకి ఇరవై నిమిషాలసేపు వాకింగ్ లేదా సైక్లింగ్ చెయ్యడం ద్వారా శరీరంలో ఉండే కొవ్వును కొంతవరకూ కరిగించవచ్చు. డైటింగ్ ద్వారా కంటే వాకింగ్, సైక్లింగ్ చెయ్యడం వల్ల బరువు ఎక్కువ తగ్గే అవకాశం ఉంది. మితమైన ఆహారం భుజించడం ద్వారా కూడా రోజుకి 100 క్యాలరీలు తగ్గే అవకాశం ఉంది.

**స్వీట్స్, కూల్‌డ్రింక్స్, ఆయిలీ ఫుడ్:** లావు తగ్గాలనుకునేవారు తక్కువ క్యాలరీలు ఉన్న ఆహారాన్ని భుజించాలి. స్వీట్స్, కూల్‌డ్రింక్స్, ఆయిలీ ఫుడ్, కాఫీ, టీలు వంటి వాటిని పూర్తిగా తగ్గించెయ్యాలి. ఇలా చెయ్యడం వల్ల లావు తగ్గే అవకాశాలు నూటికి నూరు శాతం ఉంటాయి.

**బ్రేక్‌ఫాస్ట్:** లావు తగ్గాలన్న కోరికతో బ్రేక్‌ఫాస్ట్ తినడం మానెయ్యద్దు. దీని వల్ల ఇంకా లావు పెరిగే అవకాశం ఉంది. ఉదయం పూట అల్పాహారం తీసుకోకపోయినట్లయితే మధ్యాహ్నానికి ఆకలి పెరిగి ఆహారం ఎక్కువగా తీసుకుంటాము. అందువల్ల బ్రేక్‌ఫాస్ట్ తప్పక తీసుకోవాలి. లావుగా ఉన్న వారికి అనారోగ్య సమస్యలు అధికంగా ఉంటాయన్న విషయం అందరికీ తెలిసిందే. అయితే మరో కొత్త విషయం వెలుగులోకి వచ్చింది. లావుగా ఉండేవారికి శుక్లాలు వచ్చే అవకాశం ఎక్కువ. సన్నగా ఉండే వారితో పోలిస్తే లావుగా ఉండేవాళ్ళకు శుక్లాలు వచ్చే అవకాశం 68 శాతం ఉందని వైద్యులు చెబుతున్నారు.


ఏకబిగిన అప్పజెప్పగలిగిన అబ్బాయికి ఎన్నో సన్మానాలు జరుగుతాయి. సంగీత ప్రపంచంలోని వంద రాగాలు, ముప్పయి ఐదు తాళాలు గుర్తించగలిగిన బాలమేధావికి ఎన్నో సత్కారాలు జరుగుతాయి. మూడేళ్ళ వయసులో కారు నడిపే చిచ్చర పిడుగుకి గిన్నీస్ బుక్‌లోనో, లిమ్కా బుక్‌లోనో స్థానం తప్పక లభిస్తుంది. ఇవన్నీ అదృష్ట జాతకులకు ఆయాచితంగా లభించే వరాలు.

నాలుగు రోజులు గడిచేసరికి చిన్నికి మోటారు సైకిల్‌లో ఉండే మూడు వందల పార్టులు గుర్తించగలిగే సామర్థ్యం అలవడింది. పదహారు రకాల సైజుల రెంచీలు, ఆరు రకాల పటకార్లు, మూడు రకాల స్క్రూ డ్రైవర్లును వాడు అలవోకగా గుర్తు పట్టగలడు. పెట్రోలు వాసనకి, డీజిల్ వాసనకి గల తేడాని వాడు చిటికెలో పసిగట్టగలడు. అన్నింటిని మించి, నోనరుగారు, మెకానిక్కు, మేస్త్రీ అన్నీ తానే అయిన యజమానికి ఇష్టమయ్యే టీ రంగు రుచి వాసన వాడికి బాగా తెలుసు. రోజుకి రెండుసార్లు మొట్టికాయలు తింటేనేం? ఈ సువిశాల ప్రపంచంలో తన చిన్ని పొట్టకు కావలసిన రెండు మెతుకులను సంపాదించుకోవటం, వాడికి ఎంతో ఆనంద దాయకంగానూ, గౌరవంగానూ అనిపించింది. ఇక గిన్నీస్ బుక్‌లో వాడి పేరు నమోదు కాకపోతే మాత్రం ఏం లోటు?

చాలామంది గొప్పవారికి ఉన్నట్లే, చిన్నికి కూడా ఒక గతం ఉంది. కంట తడి పెట్టకుండా, అవమానపడకుండా తన గతాన్ని నిర్వికారంగా చెప్పగలిగే వేదాంత ధోరణి వాడికి చిన్నతనంలోనే అలవడింది.

ఆ గతం వాడి మాటల్లోనే...

"నేను పుట్టిన క్షణమే మా అమ్మ చనిపోయింది. మూడేళ్ళు వచ్చే వరకు నన్ను మా అమ్మమ్మ సాకింది. తర్వాత వర్షాలు లేక అమ్మమ్మ, నన్ను మా నాన్నకు అప్పజెప్పింది. మా



## వెలుగులోకి...!

అమీర్‌ఖాన్ భార్య రీనాదత్తాకు మధ్య విభేధాలు రావడానికి కారణం అమీర్ జీవితంలో మరో స్త్రీ ప్రవేశించడమేనన్న విషయం గత కొన్నాళ్ళ క్రితం చర్చాంశనీయమైంది. మళ్ళీ అదే విషయం అమీర్‌ఖాన్ ప్రేయసి జేసికా హైన్స్ ప్రెగ్నెంట్ అవడంతో వెలుగులోకి వచ్చింది. ఈ విషయంపై జేసికా హైన్స్ వివరణ ఇవ్వడానికి నిరాకరించింది. తన బిడ్డకు తండ్రి ఎవరనేది చెప్పడానికి ఆమె ఇష్టపడటం లేదు. అయితే అమితాబ్ బయోగ్రఫీ రాయడానికి ఇండియాకు వచ్చిన జేసికాకు అమీర్‌ఖాన్‌కు 'లగాన్' సమయంలో పరిచయం అయి అది ప్రేమగా మారడంతో అతని భార్య రీనా విడాకులు కోరినట్లు బాలీవుడ్ భోగట్టా. అమీర్‌ఖాన్ ప్రస్తుతం తన ప్రేమ విషయం గురించి పెదవి విప్పడం లేదు. కొద్ది నెలల ముందు అమీర్‌ఖాన్ లండన్ వెళ్ళి జేసికాతో కొంత కాలం గడిపాడని సమాచారం. జేసికా అమీర్‌లు పెదవి విప్పక పోయినా వారిద్దరికీ మధ్య ఉన్న సంబంధం ఇప్పుడు బట్టబయలు అయింది.

# పాయసం పద్యాలు

## వేషం!

గౌరవాన్ని పెంచాలి వేషం
అన్నానని వద్దు రోషం
చిత్తశుద్ధి మానవీయతా
ఇస్తాయి అందమైన రూపం!

## పాపం! ఓటరు!

విసుగెత్తి పోయాడు పాపం
రాజకీయులపై మహాకోపం
ఈసారి, ఇంకోసారి చూద్దాం
అని ఓటేసి, దెబ్బతిన్నాడేంచేద్దాం!

* * *

మార్చి మార్చి వేసినా ఓటు
ప్రగతికి చెప్పలేదు చేటు
దేశం నాలుగు కాలాల పాటు
బాగుపడే యోగం లేటు!

* * *

అభివృద్ధి మార్పు లేని గొంగళి
ఓటరుకు చిరుగు కంబళి
ఎలక్షన్లప్పుడే మైకుల 'కంగాళి'
ఆ తర్వాత 'ఇహి' ఛూ మంత్రకాళి!

**- పాయసం సుబ్రహ్మణ్య మహర్షి**

నాన్న వట్టి తాగుబోతు. మరో పెళ్ళి కూడా చేసుకున్నాడు. మా పిన్ని అస్సలు మంచిది కాదు. నా కోసమని తెచ్చిన పాలు తనే తాగేసేది. నాకు అన్నం పెట్టేది కాదు. ఎప్పుడూ నన్ను తిడుతూ, కొడుతూ ఉండేది.

"అప్పుడు నాకు మూడేళ్ళుండి. మంచి ఎండాకాలం. బయట ఉష్ణోగ్రత ఇంచుమించు యాభై డిగ్రీలు ఉంటుంది. నాకు ఎంత ఆకలి వేసినా పిన్ని నాకు అన్నం పెట్టలేదు. నాకు కోపం వచ్చి ఇంటి బయటకు వచ్చేశాను. పది కిలోమీటర్ల దూరంలో ఉండే మా అమ్మమ్మ ఊరికి బయలుదేరాను, చాలా సేపు నడిచాను.

ఎంత దూరం నడిచినా ఊరు రాలేదు.

మధ్యాహ్నం పన్నెండయ్యింది. చుట్టుప్రక్కల మనుష్యులు ఎవ్వరూ లేరు. పొలాల్లో కూడా ఎవ్వరూ లేరు. నేను నడుస్తూనే ఉన్నాను. సడన్‌గా సైకిల్ తొక్కుకుంటూ పోలీసు నాకు ఎదురు వచ్చాడు. నా వైపు అనుమానంగా చూశాడు.

"ఇంత ఎండ వేళ కాళ్ళకి చెప్పులైనా లేకుండా... ఎవరబ్బాయి నీవు?", అన్నాడు. నేను సమాధానం చెప్పానుగానీ, అతనికి అర్థం కాలేదు. నన్ను బలవంతంగా సైకిల్ మీద కూర్చోబెట్టుకున్నాడు. నేను అలా కూర్చునే నిద్రపోయాను. పోలీసు స్టేషన్‌లో నన్ను నిద్రలేపి పోలీసులు నాకు బిస్కట్లు, అరటిపండ్లు ఇచ్చారు.

నేను ఎవరో తెలుసుకోటానికి వారికి రెండు రోజులు పట్టింది. మా నాన్నని పోలీసు స్టేషన్‌కి పిలిపించారు. ఎంత చెప్పినా మా నాన్న నన్ను సాకడానికి ఒప్పుకోలేదు. పోలీసులకి కోపం వచ్చిందంటే రాదా మరి? మా నాన్న మీద ఏదో దొంగతనం కేసు బనాయించి జైల్లో పెట్టేశారు. మా పిన్ని ఊరు విడిచి ఎటో పారిపోయింది.

ఊర్లో పంచాయితీ జరిగింది. ఊరి పెద్దలందరూ సమావేశమైనారు. సర్పంచ్ గారు కూడా వచ్చారు. నన్ను ఏం చేయాలన్న విషయమై ఎవ్వరికీ ఏమీ పాలుపోలేదు. ఆఖరుకి సర్పంచ్ గారే ఒక నిర్ణయానికి వచ్చారు.

"కుర్రవాడు చిన్నవాడు. గొడ్డు గోదా చూసుకోవటానికి వయస్సు సరిపోదు. పొలం పనులకు పంపే సమస్య లేదు. బళ్ళో చేర్పిద్దామన్నా వయస్సు సరిపోదు. వాడి అమ్మమ్మ దగ్గరికి పంపించవచ్చును గానీ ఆమె రోగిష్టిది. వర్షాలు లేవు. పంటలు లేవు. ఆమెకి రోజు గడిచే మార్గం లేదు.

"ఎలాగూ పందెం పొట్టేలును పెంచాలని అనుకుంటున్నాను. దానికి కాపుగా, జతగా వాడిని పనిలోకి తీసుకుంటాను. మా ఇంట్లోనే భోజనం. కుర్రాడికి ఆరేళ్ళు వచ్చేదాకా బాధ్యత నేను తీసుకుంటాను. తర్వాత భగవంతుడి నిర్ణయం ఎలా ఉంటే అలా జరుగుతుంది".


పంచాయితీ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. విధి నిర్ణయం ప్రకారం చిన్నికి ఆరేళ్ళు వచ్చాకా, వాడిని వాడి అమ్మమ్మకి అప్పజెప్పటం జరిగింది. ఆమె క్షణం ఆలస్యం చెయ్యకుండా వాడిని మెకానిక్ షాపులో ప్రవేశపెట్టింది.

* * *

"దేనికైనా పెట్టి పుట్టాలి, తల రాతను ఎలా మార్చగలరు?" అన్నాడు చిన్ని వేదాంత ధోరణిలో.

ఓనర్ కం మెకానిక్ కం మేస్త్రీ చిన్ని వైపు చిరాకు పడుతూ చూశాడు. "సొల్లు కబుర్లు మాని పని చూడు" అన్నాడు. అతనికి ఇరవై ఏళ్ళు వుంటాయి. చిన్నప్పటి నుండి వర్క్‌షాపుల్లో పని చేయటం వల్ల అతనికి పని గురించి బాగానే తెలుసు. అయితే అతనికి ఆదాయానికి మించిన వ్యయం ఉంది. ఆ కారణం వల్ల అతనికి ఊరి నిండా అప్పులున్నాయి. పైగా ఈ పాట చీటీలు ఒకటి. సాయంత్రమయ్యేసరికి నలుగురైదుగురు ఏజెంట్లు వచ్చి డబ్బులు వసూలు చేసుకుని పోతారు. ఇక పదో,పరకో మిగిలితే సెకండ్ షో సినిమాకో, సారా కొట్టుకో ధారపోయాల్సిందే.

ఉదాత్త, గంభీర స్వభావులు ఈ లోక పథాన్ని నిర్దేశిస్తారు. మేధావులు, జిజ్ఞాసువులు ఈ లోక గమనాన్ని శాసిస్తారు. అయితే వీరిలో




# ఆడాళ్లూ మీకు జోహార్లు

కాకాని కమల

## ఎప్పుడు బుద్ధి వస్తుంది?

ఆడవాళ్ళకి చీరల పిచ్చి, బంగారం పిచ్చి. ఈ రెండు పిచ్చిలు లేని స్త్రీ అసలు సృష్టిలోనే లేదేమో! సరే, ఆ సంగతి అలా ఉంచుదాం. ఇంటి ముందుకి బంగారం, వెండి నగలకి మెరుగులు పెడతామని ఎవరెవరో రావటం, ఆ బంగారం పట్టుకుని ఉడాయించటం, లేదూ! మన కళ్ళ ముందే ఆ బంగారు నగని ద్రావకంలో వేసి ధగధగా మెరిసేలా చేసి ఇవ్వటం, వాళ్ళు అలా వెళ్ళగానే ఆ బంగారు నగ బరువులో చాలా తేడా రావటం - ఇలాంటివి నిత్యం పేపర్‌లో వార్తలు చూస్తున్నాం. టీ.వి.ల్లో చూపిస్తున్నారు. కొన్ని వందల వేల కేసుల మోసాలు ఇప్పటికే జరిగాయి. పేపర్‌లో, టీ.వి.ల్లో పోలీసులు ఇటువంటి వారిని నమ్మవద్దని అదంతా మోసం అని హెచ్చరికలు చేస్తూనే ఉన్నారు. అయినా ఆడవాళ్ళకి తెల్సి రాలేదంటే... ధగధగా మెరిసిపోయే నగలు ధరించాలని కోరిక ఉండడం సహజమే. కాని పద్ధతిగా వాటికి మెరుగులు పెట్టించుకోవాలిగానీ ఇంటి ముందుకి వచ్చిన మోసగాళ్ళని ఇంకా ఎన్నాళ్ళు నమ్ముతారు లబోదిబోమని ఎన్నాళ్ళు ఏడుస్తారు. ఇలాంటి తెలివి తక్కువ పన్లు స్త్రీ జాతికే అవమానం కదండీ.

టోలీచౌక్ బాలానగర్ నివాసి షేక్ ఖాజా హుస్సేన్ భార్య షాకీరా బేగం ఇంటికి బుధవారం మధ్యాహ్నం ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి బంగారానికి మెరుగులు పెడతామని చెప్పారు. మొదట కాళ్ళ పట్టా గొలుసులకు మెరుగుపెట్టి, తరువాత రెండున్నర తులాల బంగారు గొలుసుకి మెరుగులు పెడతామని కుక్కర్‌లో వేశారు. ఇంటి యజమానురాలు షాకీరా బేగం ఇంటిలోకి పోయి వచ్చేసరికి, వారు 'మీ బంగారు గొలుసుని కుక్కర్‌లో వేశాం కొద్దిసేపటి తరువాత ఇందులోంచి తీసుకోండి' అని చెప్పారు. కాని తరువాత అందులో చూస్తే బంగారం లేదు. వారి కోసం అటూ ఇటూ చూసినా వారు కనిపించలేదు. దాంతో లబోదిబోమంటూ పోలీసులకి ఫిర్యాదు చేశారు.



ఆడాళ్ళూ ఇంత తెలివితక్కువ పన్లు చేస్తుంటే పోలీసులు మాత్రం ఎంతని చేస్తారండి? ఇకముందైనా స్త్రీలు ఇలాంటి పన్లు మానేస్తే బాగుంటుంది. ఆడాళ్ళూ ఎప్పుడూ జోహార్లే చెప్పించుకోవాలి మరి....

❋

చాలామందికి మామూలు లెక్కలే రావు. ఇంక ప్రోగ్రెసివ్ లీనియర్ విస్తరణ గురించి, అసంఖ్యాక బీజగణిత సమీకరణాల గురించి వారికి ఏ మాత్రం తెలియదని వేరే చెప్పాలా? అలాంటి మేధావి ఒకడు మోటార్ సైకిల్ రిపేరు కోసం వర్క్‌షాపుకి వచ్చాడు. మాటలు కలిపాడు. ఆయన బ్యాంకు ఆఫీసర్‌గా పనిచేసి వాలంటరీగా రిటైర్ అయ్యాడు. ఆరు నెలల్లో కోటీశ్వరుడయ్యే ఉపాయం అతనికి తెలుసునని తీయగా చెప్పాడు. "సిస్టమ్‌లో చేరండి. దీనికి పరిమితి లేదు. ఎంత కష్టపడితే అంత డబ్బు వస్తుంది. ఇరవై నాలుగ్గంటలూ పని చేయాల్సిన అవసరం ఉండదు. జాబ్ టెన్షన్ ఉండదు. నాలుగు నెలల తరువాత డబ్బు ఉప్పెనలా వచ్చి పడిపోతుంది."

"అమెరికాలో, ఇంగ్లాండులో చాలామంది పెద్ద పెద్ద కంపెనీ ఉద్యోగాలు, పదవులూ వదులుకుని ఈ సిస్టంలో చేరుతున్నారు. ఈ సాయంత్రం హోటల్‌లో మీటింగ్‌కి తప్పక రండి. సిస్టం గురించి ఇంటర్‌నెట్‌లో చూపిస్తారు. ఈ సంస్థలో ఉండి కోట్లు సంపాదించినవారితో పరిచయం అవుతుంది. మీటింగ్‌కి రావటానికి టిక్కెట్టు కేవలం ఇరవై రూపాయలు మాత్రమే".

సాయంత్రం వర్క్‌షాపు బాధ్యతలు చిన్నికి అప్పజెప్పి, ఓనర్ మీటింగ్‌కి వెళ్ళిపోయాడు. ఆ పెద్ద మనిషి చెప్పిన మాటలు చిన్నికి అర్థం కాకపోయినా, వాడి అమ్మమ్మ చెప్పిన కథ ఒకటి గుర్తుకు వచ్చింది.

చిన్ని వయసు కుర్రాడు ఒక మేకను పెంచుకున్నాడు. ఆరు నెలల తర్వాత ఆ మేక రెండు పిల్లలను పెట్టింది. మరో ఆరు నెలల తర్వాత మూడు మేకలు రెండు, రెండు పిల్లల చొప్పున ఆరు పిల్లలని పెట్టాయి. అర సంవత్సరం గడిచాక మొత్తం తొమ్మిది మేకలు రెండు పిల్లల చొప్పున 18 పిల్లలను పెట్టాయి. అందులో మగ మేకలని తీసివేయగా, జబ్బు పడిన మేకలు మరణించగా ముసలి మేకలు వట్టిపోగా పది సంవత్సరాలు గడిచేసరికి వాడి దగ్గరున్న మేకలతో భూమి నిండిపోయింది. ఆ కుర్రాడు భూ మండలానికి రాజయ్యాడు.

బాగా పొద్దుపోయాక ఓనరు మీటింగు నుండి తిరిగి వచ్చాడు. చాలా సంతోషంగా ఉన్నాడు.

"డబ్బు సంపాదించడం ఇంత తేలికని నాకు ఇన్నాళ్ళూ తెలియదు. సంవత్సరం తిరిగేసరికి నేను లక్షాధికారిని కాకపోతే నా పేరు మార్చుకుంటాను" అన్నాడు అమితోత్సాహంగా.

చిన్ని అతని వైపు విస్మయంగా చూశాడు. చాలా కాలంగా కష్టపడుతున్నా ఇప్పటిదాకా ఒక చిన్ని మేకను కొనుక్కోవటానికి డబ్బు కూడబెట్టలేకపోయాను తాను. తను మేకను కొనేదెప్పుడు? ఈ భూమండలానికి రాజు అయ్యేదెప్పుడు? వాడికి చింత పట్టుకుంది. ఓనరు తన ధోరణిలో చెప్పుకుని పోతున్నాడు.

"సిస్టం అంటే ఏమో అనుకున్నాను. చాలా తేలిక. సిస్టంలో పదిమంది సభ్యులని చేర్పిస్తే సరిపోతుంది. ముందర వంద రూపాయల విలువ చేసే సబ్బులు కొనుక్కోవాలి. వాటిని లాభసాటిగా అమ్మాలి. ఈ సబ్బులు మూడు రకాలు. విదేశీ, స్వదేశీ, పరదేశీ... అంటే మూడు రకాల సిస్టమ్స్‌లో చేరితే మనకి ఖర్చు కేవలం మూడు వందల రూపాయలు మాత్రమే. ముప్పయి మంది సభ్యులని చేర్పిస్తే సరిపోతుంది. విదేశీ వస్తువులపై వ్యామోహం గలవారికి విదేశీ సబ్బులు, దేశభక్తులకి స్వదేశీ సబ్బులు... ఎటూ తేల్చుకోలేనివారికి పరదేశీ సబ్బులు.

ఆ ముప్పయిమంది సభ్యులు, తలో ముప్పయిమందిని చేర్పిస్తారు. అంటే తొమ్మిది

వందల మంది సభ్యులు. వాళ్ళందరూ తిరిగి ముప్పయేసి మందిని సిస్టమ్‌లో చేర్పిస్తారు. అంటే 27,000 మంది. వాళ్ళు తిరిగి... అలా ఎనిమిది రౌండ్లు పూర్తయ్యేసరికి మనకి కమీషన్ల రూపేణా సంవత్సరానికి కోటి నుండి మూడు కోట్ల రూపాయల వరకూ ఆదాయం వస్తుంది".

వ్యాపారం త్వరగా చేస్తే కార్లు, బంగళాలు, విదేశీ యంత్రాలు... ఇంకా ఎన్నో బహుమతులు.

ముందర చెప్పినట్లు ఓనరుకి లెక్కలు రావు. చిన్నికి అసలు అక్షర జ్ఞానమే లేదు. రిటైరయిన బ్యాంకు ఆఫీసరు గారికి లెక్కలు వచ్చుగానీ అవి కూడికలూ, తీసివేతల వరకూ పరిమితం. చతుర్వర్ణ కలన గణిత సమీకరణాల గురించి అసలు తెలియని వారికి ఫోర్ డైమన్షనల్ థియరీ లేదా నాలుగు కొలతల సిద్ధాంతం గురించి ఏం తెలుస్తుంది? ఈ లోకంలో గొప్ప శాస్త్రజ్ఞులు, జిడ్డు కృష్ణమూర్తి వంటి తత్వవేత్తలూ, తమ దివ్యజ్ఞానంతో ఐదవ కొలతనీ, ఆరవ కొలతనీ సమీక్షించి, విశ్లేషించ గలిగారు. చిన్ని అతని యజమాని ఎనిమిదవ కొలత వరకూ ఊహించగలరా?

కానీ ఈ సిస్టమ్‌లో పనిచేసే వారికి ఈ మతలబులు తెలియవు. చాలా అమాయకంగా వారు సభ్యత్వాన్ని తీసుకుంటారు. చాలా తేలిగ్గా, సింపుల్‌గా కనిపించిన వ్యాపార లక్షణం, రెండు నెలలు గడిచేసరికి చాలా క్లిష్టతరమవుతుంది. సిస్టమ్‌లో కొనసాగటానికి కావలసిన పెట్టుబడి డబ్బు వారి దగ్గర ఉండదు. సంస్థలో చేరటానికి బంధువులు, మిత్రులు విముఖత చూపిస్తారు. వారి కలలు భగ్నమవుతాయి. సిస్టం సభ్యత్వానికి సజావుగా, వారి ఇంట్లో పది, పన్నెండు పెట్టెల స్వదేశీ, విదేశీ, పరదేశీ సబ్బులు, వారిని వెక్కిరిస్తూ ఉంటాయి.

రెండు పెగ్గుల విస్కీ త్రాగేసరికి వోనరుకి మరింత ఉత్సాహం కలిగింది. మీటింగ్ విశేషాలను చిన్ని తలకి ఎక్కించడం ప్రారంభించాడు. "మీటింగ్‌కి స్థలం సరిపోక జనం కొట్టుకు వచ్చారు. వచ్చేవారం మీటింగ్ ఏకంగా స్టేడియంలో నిర్వహిస్తారుట".

సిస్టంలో చేరడానికి వయస్సుతో నిమిత్తం లేదు. అరవై ఏళ్ళ ముసలాయన తన రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఒకేసారి పెట్టుబడి పెట్టేశాడు. రెండు నెలల్లో ఆయనకు పది 'రెట్ల డబ్బు వస్తుందని సిస్టం మేనేజర్ ఘంటాపథంగా చెప్పాడు. యు.కె.జి. చదువుతున్న ఐదేళ్ళ కుర్రాడు కూడా కంపెనీలో చేరాడు. వాడి స్కూలు పిల్లలని పదిమందిని చేర్పిస్తే చాలును. వీడికి జీవితాంతం స్కూలు ఫీజు కట్టనవసరం లేకుండా కమీషన్లు వస్తాయి."

మరో పెగ్గు కడుపులో పడేసరికి ఓనరు మరింత విజృంభించాడు. "నా మాట విని నువ్వు కూడా సిస్టంలో చేరు, మీ అమ్మమ్మని అడిగి రేపు మూడు వందల రూపాయలు తీసుకురా! నాలుగు రోజుల తర్వాత మీ అమ్మమ్మని కూడా సిస్టంలో చేర్పిద్దాం. సంవత్సరం తిరిగే లోపల మన జాతకం ఎలా మారుతుందో నువ్వే చూస్తావు".

చిన్ని అతని మాటలు చాలా ఆసక్తిగా విన్నాడు. ఓనరు చెప్పిన విషయాలు వాడికి ఒక్కటి కూడా అర్థం కాలేదు. అమ్మమ్మని అడిగి మూడు వందల రూపాయలు తెచ్చి సబ్బులు కొనాలన్న విషయం మాత్రం స్పష్టంగా అర్థమవుతుంది. అందుకు వాడు ఏ మాత్రం సుముఖంగా లేడు.

రాత్రి పది గంటల దాకా ఓనరు మాట్లాడుతూనే ఉన్నాడు. అతని ఊహల నిండా విమానయానాలూ, ఏ.సి. కార్లూ...

చివరగా ఓనరు అన్నాడు "మనిషికి మరీ అంత దురాశ పనికిరాదు. మన సామర్థ్యాన్ని మనం ఎక్కువగా అంచనా వేసుకోకూడదు. యాభై లక్షలు సంపాదిస్తే సరిపోదా? మనం సిస్టం వదిలేసి హాయిగా బ్రతకవచ్చు... రేపు నువ్వు సిస్టంలో చేరు. మీ అమ్మమ్మని అడిగి..." చిన్ని ఓనరు కళ్ళల్లోకి నిశ్చలంగా చూశాడు. ఒక స్థిరమైన నిర్ణయం తీసుకున్నవాడిలా అతని కళ్ళు మిలమిలా మెరిశాయి. "నేను సిస్టంలో చేరను. రేపు ఒక బుజ్జి మేకను కొనుక్కుంటాను. పదేళ్ళలో ఈ భూమికి చక్రవర్తిని అవుతాను" అన్నాడు స్థిరంగా. భవిష్యత్తులో ఓనర్ సిస్టం ద్వారా లక్షల రూపాయలు సంపాదిస్తాడని మనసారా భావిద్దాం. చిన్ని కూడా ఈ పృథ్వీ మండలానికి చక్రవర్తి అవుతాడని అనుకుందాం. అలా జరగటం అసంభవమంటారా? మీ ఇష్టం. మీకు ఒక నమస్కారం.

కలలు కనటం మానవ నైజం. స్వాప్నిక జగత్తు చిన్ని వంటి విధి వంచితులకు గొప్ప ఊరటనీ, ఆలంబననీ ఇస్తుంది. ఓనరు వంటి కష్టజీవులకు కూడా కలలు శక్తినీ, ఉత్సాహాన్నీ ఇస్తాయి. ఇటువంటి వారి బలహీనతలను ఆధారం చేసుకుని, వారి శ్రమలను దోపిడీ చేసే మల్టీ నేషనల్ కంపెనీలకూ, వాటి ప్రచార సాధనాలకూ, సిస్టం మేనేజర్లకూ కూడా మరో నమస్కారం. ❋


**100% AYURVEDIC PRODUCT**

**గ్యాస్‌ట్రబుల్‌తో బాధపడుతున్నారా?**

**మలబద్ధకముతో ఇబ్బంది పడుతున్నారా?**

**కడుపునొప్పి మొదలగు జీర్ణశక్తికి సంబంధించిన వ్యాధులకు అనేక సంవత్సరముల నుండి ప్రయోగములు చేసి చంద్రికా వారిచే తయారుచేయబడినటువంటి అతి ఉత్తమమైన ఆయుర్వేద మందు**

# క్యాప్‌జైమ్

## చూర్ణము




**జీర, ఇంగువ, సైంధవలవణం, యవాక్షారము, ఇసఫ్‌గోల్, మారీచము మొదలగు అనేక రకములైనటువంటి అతి ఉత్తమమైన ఆయుర్వేద మూలికలతో తయారుచేయబడినది.**

**ఈ క్యాప్‌జైమ్ చూర్ణమ్ తీసుకొనుట వలన ఎటువంటి సైడ్‌ఎఫెక్ట్స్ రావు**

మార్కెట్ చేయువారు

**రామా మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ & కొ.**

పార్కురోడ్, విజయవాడ - 1. ఫోన్ : 2424133.